
"నువ్వు సరిగ్గానే విన్నావ్! నేనన్నదీ అదే పూర్.....పూర్ గోల్డ్. ప్యూర్ కాదు." రెట్టిస్తూనే సందేహనివృత్తి చేశారు సోమలింగంగారు.

'మేలిమి, సరే. కల్తీ గురించీ విన్నాం. అదీకాకపోతే దొంగ బంగారం ఉండాలి. అంతేకాని, పూర్ గోల్డేమిటి? ఈ పేద బంగారాన్ని మీరెప్పుడు కనిపెట్టారండీ బాబూ?" తికమక పడిపోతూ అడిగాడు ప్రసాద్.

# పూర్ గోల్డ్

డా॥ గోలరాజు నారాయణరావు





## ఫర్హాన్ కొత్త ఇన్నింగ్స్

లక్ష్య సినిమా ఆశించినంతగా విజయం సాధించకపోవడంతో ఫర్హాన్ అఖ్తర్ పాపం బాగా డీలాపడిపోయాడు. దిల్ చాహ్తా హైతో కొత్తతరం సినిమాకు సరికొత్త రూపు ఇచ్చిన ఫర్హాన్ ఇప్పుడు మరోకొత్త అవతారం ఎత్తుతున్నాడు. బెంగాలీ దర్శకుడు రీతూపర్ణ ఘోష్ హిందీలో తీస్తున్న సినిమాలో అతను నటుడిగా కొత్త ఇన్నింగ్స్ ఆరంభిస్తున్నాడు. అదీ బిగ్ 'బి'తో... ఈ సినిమాలో అతను అమితాబ్ కుమారునిగా నటించడం విశేషం. రీతూపర్ణ తన మాతృభాషలో తీస్తున్న మరో సినిమాలో అభిషేక్ హీరో. ఇందులో అతని పక్కన నాయిక షర్మిలా కూతురు సోహా అలీ ఖాన్...వా... క్యా జోడీ హై...

సోమలింగం గారు ఓ మహా సత్యాన్ని ప్రవచించబోతున్న సంగతి రూఢీ అయిపోయింది. అందుకే చదువుతున్న ఆ మెడికల్ మేగ్జయిన్‌ని పక్కనపెట్టి ఆసక్తి కనపరిచారు, జూనియర్ డాక్టర్ చలపతిగారు. అందరి దృష్టిని తన గాలం చేజిక్కించుకున్న సంగతి ధ్రువపడ్డ తరువాత మరింత ఉత్సాహం వచ్చిందాయనికి.

''సువర్ణం కన్నా అగ్ర వర్ణం లేదన్నాడు కవి. దాని విలువ విశ్వవ్యాప్తం. ఔనా! అయినా, పేద దేశాల తులం బంగారం, సామ్రాజ్య వాద దేశాల వారి తులం వెండికి సమానం. గోల్డు అంతర్జాతీయ మారకమే. అయినా సరే, పేద బంగారం - అంటే పేద వాళ్ళది, పేద దేశాల లోది అనేసరికి దాని విలువ డౌనైపోతుంది. ఇంక అమెరికా వారి సంగతి చెప్పక్కర్లేదు కదా! ఆ ప్రపంచ మహా విక్రేత బంగారం బదులు వాడి డాలరు కాయితం ముక్కనే లోకం మొత్తం మారకంగా మన్నించాలన్నాడు. అసలు మొన్న మీ డాక్టరమ్మ గారింట్లో జరిగిందాన్నే మనాలి మరి?''

''ఏం, అది మా డాక్టర్ గారిల్లేనా ఏంటి? మీ ఇంజనీరుగారిది కాదా!?''

సరదాగా అన్నాడు ప్రసాద్.

''అదే నీ దగ్గర జబ్బు. ఊరికే పేల్తావ్. అసలు సంగతి మాత్రం అడగవ్!'' అన్నారాయన.

నిజానికి 'అడిగే' పనే లేదు. సందర్భం వచ్చింది కాబట్టి సంగతంతా చెప్పిగాని వదలరు సోమలింగం గారు. ఇంక 'ఊ' కొట్టడమే.

రాత్రి తొమ్మిది దాటింది.

విశాఖలో ఓ మూల పాత భవంతిలోని కనక మహాలక్ష్మి డిస్పెన్సరీ. అప్పుడే స్థిమితపడుతున్న రోగి శరీరంలా మగతగా, కుదురుగా ఉంది. డాక్టర్ సుభద్ర కొద్దిసేపటి క్రితమే వెళ్ళిపోయారు. ఉన్న మూడు పురుడు కేసులని ఒకసారి చూసొచ్చి లేబరేటరీ బల్లమీద క్యారియర్ విప్పింది పాప, నర్సు. ఆయా సరోజ రాత్రి డ్యూటీ ఎగ్గొట్టి సంగం శరత్‌లో చూసొచ్చిన సినిమా కథ చెబుతూ ఉంటే భోజనం చేస్తోంది. ఆ పక్కనే ఆవాళ్టి మెడికల్ టెస్టుల బాపతు రిపోర్టులని టైపు చేస్తున్నాడు, పేరుకు కాంపౌండర్ అయిన ప్రసాద్. లేబరేటరీకి ఆనుకుని ఉన్న డాక్టర్ సుభద్ర గదిలో కూర్చుని ఏదో మెడికల్ మేగ్జయిన్ చదువుతున్నారు, జూనియర్ డాక్టర్ చలపతి గారు.

''నమస్కారం చలపతి గారూ! మీరే ఉన్నారా! అనుకున్నాను.''

అంటూ ప్రవేశించారు చనువుగా సోమలింగంగారు, అప్పుడే.

తూకం వేసినట్టు ఓ మర్యాదా పూర్వకమైన కవళికని, ఓ పలకరింపు నవ్వుని వ్యక్తీకరించారు చలపతిగారు. ఆ లాంఛనం ముగియగానే మళ్లీ మేగ్జయిన్‌లో తల దూర్చేశారు.

అయినా సోమలింగం గారు ఆపలేదు.

'' ఏం లేదండీ! సాయంత్రం నుంచి జలుబు, ఒళ్లు నొప్పులూను. రెండు టాబ్లెట్లు ప్రసాదించండి. మళ్ళీ రేపు వెట్టి వేళకి ముదిరితే కష్టం!''.

ప్రసాద్‌ను పిలుద్దామనుకునే సరికే, సోమలింగంగారి గొంతు విని తనే గదిలోకి వచ్చాడు, ''దర్శనాల్లేవేటి గురూగారూ!'' అంటూ. రెండు పేర్లు చెప్పి తెచ్చిమ్మన్నారు చలపతి గారు.

అప్పుడే ఓ మాటన్నాడు, ప్రసాదు '' ఒళ్ళు నెప్పులేనా ఇంకేమైనా....'' అని. అదే అతడి తప్పిదం.

''లేదు నాయనా! టీబి ఉంది. కేన్సర్ రాబోతోంది. అందుకే నీ ఆస్పత్రిని దోచెయ్యాలని వచ్చాను, సరా!?'' అన్నారు సోమలింగంగారు, ధాటీగా, పెద్ద గొంతుతో.

నవ్వుతూ చెవులు రెండూ మూసేసుకుని ఒక్క ఉదుటన లోపలికి గెంతాడు ప్రసాదు. చలపతి గారు నవ్వి ఊరుకున్నారు. ఈయన కొత్త కేసు కాదు. ఇక్కడే ఒకనాడు మేనేజరు హోదా వెలిగించిన మనిషి. సిబ్బందికి చిరపరిచిత శాల్తీ. ఎప్పుడు ఏ మాటకి సీమ టపాకాయ అయిపోతాడో మాత్రం వాళ్ళకి తెలీదు. ఆయన నైజమే అంత. సరోజ మాటల్లో చెప్పాలంటే, 'ఏమన్నా తగువే, మీదడి కరిచేస్తడు ముసిలోడు. మొదలెడితే ఆపడు. పట్టుకుంటే వొదల్డు'. మేగ్జయిన్ ఎడల చలపతి గారి ఏకాగ్రత

పెరగడంలోని ఆంతర్యం కూడా ఇదే. ' ఏమిటి విశేషాలు!' అనైనా అనలేదు. ' ఏమిటి డాక్టరు గారూ, సంగతులు?' అనే అవకాశమూ ఇవ్వలేదు. ఇందులో ఏ ఒక్క మాట వచ్చినా చాలు, సోమలింగం గారు అంత రాత్రి వేళని కూడా ఆలోచించకుండా విశాఖ నుంచి వాషింగ్టన్, అక్కడ నుంచి ప్రపంచ బ్యాంకుకి, పనిలో పనిగా ఐ ఎం ఎఫ్‌కి, వెంటనే అయోధ్యకి, అక్కడ నుంచి రష్యాకి చక్కర్లు కొడతారు. ఎదుటి వారి చేతా కొట్టిస్తారు. ఒక నాటి కామ్రేడ్ సోమలింగంగారి పరిజ్ఞానం నిజంగా అమోఘం. వారి నాటకాలు, బుర్రకథలలో ప్రముఖ పాత్రలు ధరించిన వారు, వేదికలెక్కి ఉపన్యాసాలు ఇచ్చిన వారూను. లాల్చీ పైజమా, కొద్దిగా మాత్రమే అవతరించిన బట్టతల, ముఖానికి కళ్లజోడు ఆయనకి మేధావి సుమా అనుకోదగ్గ కళని సంతరించి పెట్టాయి. ఇపుడు కాస్త తగ్గింది గానీ, నోరు విప్పితే చాలు, ఫాసిజం, సామ్రాజ్య వాదం, అణ్వస్త్రాలు, అగ్రరాజ్యాల దోపిడి, వలసవాదం ఇవే మాటలు క్షిపణుల్లా వచ్చేవి. అదేమిటో, తరువాత చల్లగా సాయిబాబా భక్తుడైపోయాడాయన. రాన్రాను ఎరుపు ఇంకాస్త విరిగి కాషాయంలోకి మారిన దాఖలాలు కూడా ప్రజలకి కనిపించాయి. గురజాడ బ్రాహ్మల్లో కూడా మంచివాళ్ళుంటారన్నట్టు, బీజేపి ఆరెస్సెస్‌లలో కూడా మంచి వాళ్ళుంటారండోయ్, వాజ్‌పాయ్ లాగ అనే దాకా వచ్చారు. ఆయన గత జీవితానికి, ఇప్పటి పరిణామానికి మధ్య విభజన రేఖల్లా అనిపిస్తాయి ఆయన నుదుటి మీద విభూది రేఖలు.

'' ఇప్పుడొహటి, ప్రొద్దున్నే ఒకటి.'' రెండు టాబ్లెట్లు సోమలింగంగారి చేతిలో వేస్తూ అన్నాడు ప్రసాద్. అప్పుడు తాపీగా అక్కడి బల్లమీద సుఖాసీనులై టాబ్లెట్లని పరిశీలనగా చూసి అన్నారాయన.

''డాక్టర్స్ శాంపిల్స్ ఇవ్వడానికి కూడా ఇంత ఇదైపోతావేమయ్యా ప్రసాదు? రేపు ఈ రూపాయి పావలా గుళికలు మీ డాక్టరమ్మ ఎవరికో రుద్దేసి పాతిక రూపాయలూ పర్సులో పెట్టుకోవాలి, అమెరికా వాడిలాగ, అంతేగా! వాడు చూడు! అక్కడ ఊరికే పడున్న టానిక్కులని, బ్యాన్ చేసేసిన టాబ్లెట్లని మనలాంటి పేద్దేశాల మీద రుద్దేసి బంగారం లాంటి మూలికలని తవ్వుకు పోవడం లేదూ? డాక్టర్ల దోపిడీ గురించి నాకు చెప్పకయ్యా!''

ఎదురుగ్గా ఒక డాక్టరు ఉన్న సంగతి కూడా పట్టించుకోకుండా అన్నారాయన.

చలపతి గారు ఏమీ అనలేదు గానీ, మళ్ళీ ప్రసాదే అన్నాడు.

''చూశారా డాక్టరు గారూ! ఆ మాట అనకపోతే ఆయనకి నిద్రపట్టదు''

'' ఉన్నమాటే లేవోయ్. అన్నట్టు ఇంజనీర్లది కూడా తక్కువ దోపిడీయేం కాదు.''

వాళ్ళ సంగతి వదిలేస్తే పాతకం చుట్టుకోదూ అన్నంత ఠంచనుగా అన్నారు మళ్ళీ.

''ష్!...గట్టిగా అనకండీబాబూ! అయినా సోమలింగంగారు? లోకంలో ఏం జరిగినా దాన్ని పట్టుకొచ్చి మా డాక్టరమ్మగారికి, మీ ఇంజనీరు సారుకి ముడెడతారేంటి? పైగా ఇల్లెక్కి!'' అన్నాడు ప్రసాదు నవ్వుతూ.

''నెమ్మదిగా అంటే నీకూ ఇష్టమేగా, సరే వస్తా!'' అంటూ లేవబోయారు, ఆవలిస్తూ.

అప్పుడే పక్కగదిలో పాప, సరోజ గట్టిగా నవ్విన శబ్దం వినిపించింది.

అంతే, నిర్వహించవలసిన బ్రహ్మాండమైన రాచకార్యం మిగిలిపోయినట్టు చటుక్కున చతికిలపడి, లోపలికి తొంగి చూస్తూ అన్నారు.

''నువ్వూ ఉన్నావా? అమ్మా పాపా! ఇలా రావే!''

అప్పుడే చేయి కడుక్కుని కొంగుతో తుడుచుకుంటూ పాప వచ్చింది. వెనకే సరోజ.

''నీలమ్మ తల్లి దగ్గర్నుంచి దుద్దులు తెచ్చుకున్నావా?''

సస్పెన్స్ సినిమాలో ముసుగు విలన్లా అడిగా

## ఓల్డ్ ఈజ్ గోల్డ్

అనుకుంటాంగానీ పాత ఎప్పుడూ మధురమే. ఇవాళ కొత్తతరం తారలు ఎంతమందివచ్చినా ఆనాటి తారల గౌరవమే వేరు. అందుకు అద్భుతమైన సాక్ష్యం అమితాబ్ బచ్చన్, హేమమాలిని. అమితాబ్ ఈనాటికీ సినిమాకి రెండున్నర నుంచీ మూడుకోట్ల వరకూ పారితోషికం తీసుకుంటున్నాడు. అదే అతని కుమారుడు అభిషేక్ విషయానికి వచ్చేసరికి తండ్రికిచ్చే మొత్తంలో అతనికి నాలుగోవంతు కూడా దక్కడం లేదు. హేమమాలిని పారితోషికం ఈనాటికీ 50 లక్షలు!!! పాపం ఈషా దగ్గరకు వచ్చేసరికి ఆమొత్తం సగంకూడా వుండటం లేదు. ఏమాటకామాటే చెప్పుకోవాలి. ఈషాకు మొదట్లో బ్రహ్మాండమైన ఆఫర్‌లు వచ్చాయి. కానీ ఆ సినిమాలేవీ ఆడకపోవడంతో ఆ పిల్ల ఇప్పుడు సెల్లింగ్ కమోడిటీ కాదు.



రాయన.

ఉలిక్కిపడింది పాప.

''ఆ సంగతి మీకెలా తెలుసు?''

''ఆ సంగతి తర్వాత. దుద్దులు తిరిగిచ్చిందా, నీలమ్మ తల్లి?''

నవ్వి ఊరుకుంది పాప. జవాబివ్వలేదు.

కాని, ఆ నవ్వే కొంచెం చెప్పిందేమోనని పిస్తుంది.

సరోజ ఆత్రంగా పాప జడపాయలు తప్పించి చెవి తమ్మిల కేసి చూసిందప్పుడు. బోసిగా ఉన్నాయి.

ఆ దుద్దుల జతని పద్నాలుగు వందలు పోసి ఈ మధ్యే కొనుక్కుంది పాప. ఓ రకం గడ్డి పూలని పోలి ఉన్న చిన్నచిన్న దుద్దులు. నిజానికి సైజే కాదు, బరువు కూడా ఆ పువ్వులంతేనేమో. మిరియం గింజలకి కాస్త అటు ఇటుగా ఉండి, చిన్నచిన్న ఎర్రరాళ్ళతో ముచ్చటగా, ముద్దుగా మాత్రం ఉన్నాయి. అవి పాప రెండేళ్ల కలల పంట.

నలుగురూ ఆడపిల్లలే ఉన్న కుటుంబంలో పుట్టింది పాప. తండ్రీ, ఆయన సంపాదనా ఉన్నా, కుటుంబం వరకు లేనట్టే. పస్తులు కూడా ఉంటున్న సమయంలో డాక్టర్ సుభద్ర దగ్గర ఒక నర్సుగా చేరింది పాప. వచ్చే మూడొందల యాభై జీతంలో పదో పాతికో తప్ప మొత్తం ఇంట్లో ఇస్తుంది. ఆస్పత్రి డ్యూటీ అయ్యాక బయలుదేరేది. వృద్ధులున్న ఇళ్ళకి, మంచం పట్టిన వాళ్ళ ఇళ్ళకు వెళ్ళి ఇంజెక్షన్లు, డ్రెస్సింగులు చేసేది. వాళ్ళిచ్చే మూడేసి, నాలుగేసి రూపాయలని కూడబెట్టేది. అలా కొన్న దుద్దులవి. ఈ కథంతా తెలుసు కాబట్టే ఎంతో ఆత్రంగానూ, కొంచెం బెంగగానూ కూడా అడిగింది సరోజ,

''ఏటైనాయి పాప, దుద్దులు?''

''అది నేను చెబుతాను, నన్నడగాలి''. అంటూ సంగతి వివరించారు. అదిగో అప్పుడు బయట పడిందే ఆ పేద బంగారం.

ఇంక అక్కడ తనుండడం మంచిది కాదన్నట్టు వెళ్ళి పోయింది పాప.

''అలా పోతావేటి? చెప్పు, నీలూ తీసేస్కుందా? తాకట్టా ఏటి? ఎందుకు? తిరిగిచ్చిందా? ఇచ్చిందా లేదా'' ఉత్కంఠతోనే అడిగింది సరోజ.

''ఏదో నెంబరు కేసు ఇందాకే పిల్చింది. మళ్ళొచ్చి చెబుతాలే!'' గది బయట నుంచే అంది పాప.

''దుద్దులు నీలమ్మ తల్లి తీసుకుంది.''

అన్నారు సోమలింగంగారు కథలోకి దిగుతూ.

నీలమ్మ తల్లి అంటే డాక్టర్ సుభద్ర గారి రెండో తనయ. ఆ పిల్లని ఇలా 'నీలమ్మ తల్లి' అని నోరారా పిలిచేది ఒక్క సోమలింగం గారే. డాక్టర్‌గారి అత్తగారి పేరది. ఆ నీలమ్మగారే దూరపు బంధువైన సోమలింగాన్ని ఇక్కడకు రప్పించారు. ఆ కుటుంబం విస్తళ్ళు, అప్పడాలు అమ్మిన నాటి నుంచి ఆయనకు తెలుసు. అప్పుడే ఇంజనీరు గిరీకి రాజీనామా పారేసి కాంట్రాక్టర్‌గా ఎదుగుతున్న తన కొడుకు వ్యవహారాలకి, అదే సమయంలో పేరు మోస్తున్న ఇంజనీరు గారి భార్య, తన డాక్టరు కోడలు సుభద్ర ఆస్పత్రి నిర్వహణ బాధ్యతను చూసేందుకు ఉమ్మడి దివానుగా నియమించే ఏర్పాటూ చేసింది నీలమ్మగారు. కాని ఈ నియామకాన్ని డాక్టరు కోడలు మౌనంగా తిరస్కరించారు.

డాక్టర్ సుభద్ర ఆ పేరే తన రెండో కూతురికి పెట్టవలసి వచ్చింది. తప్పని పరిస్థితుల్లో కొద్దిగా ప్లాస్టిక్ సర్జరీ చేసి, 'నీలవేణి' గా మార్చి మరీ తగిలించారావిడ. దరిమిలా కాన్వెంట్లకి, ఆపై ట్యుటోరియల్ కాలేజీకి, మధ్య మధ్య బ్యూటీ క్లినిక్కులకి తిరిగాక అది ఇంకాస్త స్లిమ్‌గా అయ్యి నీలూగా మారింది. ఇపుడంతా నీలూ అనే అంటారు.

''దుద్దులు నీలూకెందుకిచ్చింది పాప?'' అడిగాడు ప్రసాద్.

''మీదపడి లాక్కుంటే ఏం చేస్తది?''

''మీద పడి లాక్కోడమేంటండీ?''

ఫస్ట్‌ఫ్లోర్ కారిడార్‌లో పేరాపెట్ వాల్‌మీద మోచేతులు ఆన్చిచూస్తోంది నీలూ, చూయింగ్ గమ్ నములుతూ. డాక్టర్ గారి ఇంటికి ఎదురుగానే, రోడ్డుకు అవతల ఉంది కార్పోరేషన్ వారి పార్కు. అంత ఎండలోనూ కష్టపడి ఆడుతున్నారు ఆ పోష్ కాలనీ కుర్రకారు క్రికెట్. పచ్చటి రేబాన్ గ్లాసెస్‌లోంచి వారి క్రీడానైపుణ్యాన్ని చూస్తోంది నీలు.

''మాటంటే నమ్మాలి మీదపడి లాక్కుంది, నీలమ్మ తల్లి.''

''ఆ పిల్ల మీదడితే ఈ తాటాకు బొమ్మ తట్టుకుందా?'' విస్తుపోతూ అడిగింది సరోజ, గొంతు తగ్గించి. సరోజ తీసుకొచ్చిన పోలికకి అతి సమీపంగా ఉంటుంది పాప. వయస్సు ఇరవై రెండేళ్ళే. కాని, ముప్పయ్ పై బడినట్టు ఉంటుంది. అందరూ తెలుపు వరం అనుకుంటే పాప పాలిటి అది శాపంలా ఉంటుంది. మెడమీద నుదురుమీద, ముంజేతుల మీద నరాలు పచ్చగా కనిపిస్తూ ఉంటాయి. ఎలుక తోకలాంటి జడ. జాకెట్టు మీద నుంచి భుజం గూడలు పైకి కనిపిస్తూ ఉంటాయి. నిజంగానే తాటాకు బొమ్మకి చీరకట్టినట్టు ఉంటుంది పాప.

''నీలమ్మా బొమ్మే! కాదా?'' అన్నారు సోమలింగం గారు.

చలపతి చిన్నగా నవ్వితే, ప్రసాదు, సరోజ ఫక్కున నవ్వేశారు.

నీలూని చూసిన వాళ్ళకి ఆ మాట వింటే నవ్వు రాకమానదు. అమ్మతో సరదాగా ఆస్పత్రికొచ్చి నప్పుడల్లా వెయిట్ చూసుకుంటూను, వెయిట్ చూసుకున్నప్పుడల్లా అరవైకి, అరవై మూడుకి మధ్యన తన్నుకునే ముల్లును చూసినప్పుడల్లా చాల వయ్యారంగా ఆశ్చర్యపోయే నీలూ ఆస్పత్రి స్టాఫ్ అందరికీ తెలిసినదే. ''ఇదిగో! నువ్విలాగే ముప్పొద్దులా నాలుగేసి కప్పుల ఐస్‌క్రీం పుచ్చుకుంటూ ఉంటే ఆ వెధవ ముల్లు డెబ్బయ్ మీదకు పరిగెట్టుకు పోతుంది. అప్పుడు నిన్ను పెళ్ళాడ్డానికి ఎవ్వడూ సాహసించడు!'' అని డాక్టర్‌గారిలోని తల్లి చేసే హెచ్చరికలు కూడా వాళ్ళందరికీ తెలిసినదే. పైగా నీలూది నీలి వర్ణం. అయితే ఈ మాటకి డాక్టర్‌గారు ఎంత మాత్రం అంగీకరించరు. మరీ తప్పక పోతే చామనఛాయ అనుకోండి అని మాత్రం రాజీ కొస్తారు. చదువు మీద పరిమితంగానూ, శరీర సౌందర్యం పట్ల అపరిమితంగానూ శ్రద్ధ చూపుతోందని 'సుత్తి డాడీ' అభియోగం. ఆయన ''ఇంటరు నాలుగేళ్లు చదవకూడదురా నీలూ డియర్!'' అని కమ్మగా కసురుతారు కూడా. జీన్స్ ప్యాంట్ల మీద సాధారణంగా రాక్ బృందాలు, అమెరికా జెండాలు, జిరాఫీలు, బాక్సింగ్ చాంపియన్ల ముఖారవిందాలతో అలరారే టీ షర్టులు మాత్రమే ధరిస్తుంది. హోదాకు తగ్గట్టు రేబాన్ గ్లాసెస్ అలంకరించుకుని కారు మీదో, స్కూటర్ మీదో నగర సంచారం చేసే నీలూ రూపం చాల మందికి చిరపరిచితం.

కొంటెగా అడిగాడు ప్రసాదు. ''ఏం బొమ్మ గురూగారూ?''

''టెడ్డీబేరు. లైఫ్ సైజుది. ఎందుకా నవ్వు. టెడ్డీ బేరు బొమ్మకాదనా?''

''అసలు సంగజ్జెప్పకుండా ఇయన్నేటి?''

దుద్దులు ఏమైపోయాయోనన్న ఆత్రుతతో దాదాపు అరిచింది సరోజ.

ఆ దెబ్బతో నిన్న మధ్యాహ్నం జరిగిన అసలు కథ దగ్గరకెళ్ళి పడ్డారు సోమలింగంగారు.

* * *

మూడు దాటింది ఎండ తన ప్రతాపాన్ని ఉపసంహరించుకుంటోంది.

ఫస్ట్‌ఫ్లోర్ కారిడార్‌లో పేరాపెట్ వాల్‌మీద మోచేతులు ఆన్చిచూస్తోంది నీలూ, చూయింగ్ గమ్ నములుతూ. డాక్టర్ గారి ఇంటికి ఎదురుగానే, రోడ్డుకు అవతల ఉంది కార్పోరేషన్ వారి పార్కు. అంత ఎండలోనూ కష్టపడి ఆడుతున్నారు ఆ పోష్ కాలనీ కుర్రకారు క్రికెట్. పచ్చటి రేబాన్ గ్లాసెస్‌లోంచి వారి క్రీడానైపుణ్యాన్ని చూస్తోంది నీలు.

ఫస్ట్‌ఫ్లోర్‌లోనే ఒక పక్కగా ఉన్న ఇంజనీరుగారి ఆఫీసు రూంలో కూర్చుని, భోజనం చేశాక ఒక్క కునుకైనా తీయడానికి అవకాశం లేకపోయిన ఆ బూర్జువా దినాన్ని, ఎండని తిట్టుకుంటూ, కిటికీ రెక్క తెరిచి కునికి పాట్లు పడుతూ, తను కునికి పాట్లు పడుతున్న సంగతి సాధ్యమైనంత వరకు

లోకానికి తెలియకుండా జాగ్రత్త పడుతూ ఓ అర్జంట్ ఫోన్ కాల్ కోసం ఎదురు చూస్తున్నారు, సోమలింగం గారు.

అప్పుడే హఠాత్తుగా కేకేసింది, నీలమ్మ తల్లి.

'' ఏయ్ పాపా!''

కనీసం రెండు ఫర్లాంగులైనా వినిపించి ఉండాలా పిలుపు. సుభద్రమ్మగారు క్షమిస్తే గావుకేక. ఒక్కసారి ఆట ఆపేసి మేడ మీదకు చూశారు ఔత్సాహిక క్రికెటర్లు.

పాప కేమైపోయిందోనని కిటికీలోనుంచే బయటకు చూశారు సోమలింగం గారు.

చెమటలు కక్కుకుంటూ వస్తున్న పాప ఆ కేకకి తలెత్తి చూసింది, వీధి చివర నుంచి. నీలమ్మ తల్లికి ఏమైనా అయిందేమోనని గది బయటకే చూశారాయన ఆత్రంగా.

కాలు ఎత్తి అమాంతం గోడమీద పెట్టి చీలమండ చుట్టూ చూపుడు వేలుతో గీసి చూపిస్తున్నది నీలు. సోమలింగం గారికి అర్థం కాలేదు. పాపకి అర్థమైంది.

'వస్తున్నా, తొందరొద్దు' అన్నట్టు అరచేయి ఊపింది పాప.

మరో ఐదు నిమిషాలకి ఫస్ట్‌ఫ్లోర్‌లో ప్రత్యక్షమైంది ఆపసోపాలు పడిపోతూ చెమటకి జాకెట్టంతా తడిసి ముద్దయిపోయింది. ''పట్టీల పనయిందా?'' చాల అధికారంతో అడిగింది నీలు.

''సరాసరి షాపు నుంచే వస్తున్నాను తల్లీ! వాడు......''

తన దర్పానికి గుర్తింపు లేకపోయేసరికి అసహనం పెరిగింది.

''ఇచ్చాడా లేదా, పట్టీలు?''

''ఇచ్చాడు. నే వెళ్ళేసరికి....''

''సుత్తి కొట్టకు ఏవీ?''

''ఇవిగో తల్లీ!'' అంటూనే ఒక పేపరు పొట్లం అందించింది పాప.

''మమ్మీ ఒంటిగంటకి కదా పంపింది! ఇంత ఆలస్యమైందేం?'' పొట్లం పరపర చింపేస్తూ అడిగింది నీలూ.

''తిండి తినొద్దా ఏమిటీ ఇంటికెళ్ళి వస్తున్నాను''.

''మంచిపని చేశావ్!''

అంటూనే పట్టీల చిరుమువ్వలని సుతారంగా తాటించి కాళ్ళకి తగిలించింది. జీన్స్ కాస్త పైకి జరిపి చీలమండ చుట్టూ చూసుకుంది.

''సుత్తి డాడీ, ఎప్పుడూ ఇంతే. సైజు చూసి తేవొద్దూ! ఎంత లూజో. ఆ, అబ్బ ఇప్పుడు సరిపోయాయి.'' అంది నీలూ.

సుత్తిడాడి వారం క్రితం హైదరాబాద్ వెళ్లినపుడు తెచ్చిన వెండిపట్టీలు. ఆ తండ్రి ఎంతో ప్రేమగా తెచ్చిన పట్టీలు లూజై పోయాయి. వాటిలో కొంచెం కొంచెం ముక్కలు కత్తిరించి నీలూ తొందరగా అలంకరించుకునేటట్టు చేసే బాధ్యత పాప భుజస్కంధాల మీద పడింది. సరికొత్త వెండి పట్టీలు. చామన ఛాయలో పుష్టిగా ఉన్న నీలూ పాదాల మీద అందంగా కనిపిస్తున్నాయి. తను చెప్పిన డిజైన్ సుత్తిడాడీ తేలేదట. లేకపోతే అదుర్సుట. ఇవి నాట్ బ్యాడ్డట. ఏవేవో చెబుతోంది.

గడియారం ఠంగున ఒక గంట మోగించి మూడున్నర అయిన సంగతిని ప్రకటించింది.

''వస్తా నీలూ! నాలుగున్నరకి మళ్ళీ డిస్పెన్సరీకి వెళ్ళాలి.''

అంటూనే వడివడిగా బయలుదేరింది పాప. రెండడుగులు వేసిందో లేదో

''ఏ....య్....య్....య్......''

'మళ్ళీ ఏంటి బాబూ!' అన్నట్టు వెనుతిరిగింది పాప.

''ఇంతకీ కట్ చేసిన వెండి ముక్కలు ఏవండీ?'' చాల గడుసుగా చేయి తిప్పుతూ అడిగింది నీలూ. అప్పటికి గాని వాటి సంగతి గుర్తుకు రాలేదు పాపకి. పట్టీల నుంచి ముక్కలు కత్తిరించడం, అవి భద్రంగా చిన్న కాగితంలో పొట్లం కట్టి తనకు ఇవ్వడం కూడా గుర్తుంది. కాని, వాటిని తను తెచ్చిందా? అక్కడ మరిచిపోయిందా? లేకపోతే

కూలిన జర్మన్ గోడ శిథిలాల కింద, పతనమైన సోవియెట్లు కింద ఏదో సిద్ధాంతం ఉంటే ఉండాలి గాని, దోపిడీ వ్యవస్థ మాత్రం కాదు. అబ్బ! దోపిడీ సార్వకాలిక సర్వాంతర్యామి. దాని గురించి తలుచుకుంటే ఎవరో మహానుభావుడు దాని తత్వాన్ని సదా గుర్తు చేస్తున్నట్టే ఉంటుంది నాకు, దోపిడీ నిత్యం, దోపిడీ సత్యం

ఇంటిలో వదిలేసిందా? గుర్తుకు రాలేదు పాపకి.

''ఇంటి దగ్గర మర్చిపోయినట్టున్నాను. ఈసా రొచ్చినపుడు తెచ్చిస్తాలే!'' మామూలుగా చెప్పేసి ముందుకు కదలబోయింది పాప.

''ఈ దొంగవేషాలంటేనే నాకు చికాకు. ముందు ఆ ముక్కలు ఇచ్చి మాట్లాడు!''

చాల కటువుగా అనేసింది నీలూ.

నిర్ఘాంత పోయింది పాప. తనతో ఎన్నిసార్లు బయట తిరగలేదు. ఇద్దరూ ఎన్నిసార్లు షాపింగ్‌కి వెళ్ళలేదు.

డాక్టరు గారు ఆదేశించినపుడల్లా నర్సు వేషం తీసేసి నీలూ చెలికత్తె వేషం వేయలేదు? ఇదేమిటి ఇలా? దొంగతనం, తన మీద.

''ఆ మాత్రానికే అంత పెద్ద మాటలెందుకు నీలూ? రెండు ముక్కలు యాభయ్ రూపాయలు కూడా చెయ్యవు. నేనేం చేసుకుంటాను?'' నిష్ఠూరంగా అంది పాప.

''నో. నేన్నమ్మను'' అంది నీలూ.

అప్పటికే గొంతు గద్గదమవుతోంది పాపకి.

''నువ్వు నమ్మాలంటే ఏం చేయాలో చెప్పు పోనీ?''

ఒక్క క్షణం ఆలోచించింది నీలు. పాప కొత్త దుద్దులు కొనుక్కుని చూపించిన అనేక మందిలో నీలూ కూడా ఉంది. పైగా పాప బంగారం దుద్దుల సంగతి నీలూ మరిచిపోలేదు కూడా. అందుకు నిదర్శనంగా వాటి సంగతి ఇప్పుడు గుర్తుకొచ్చింది కూడా.

''వెండి ముక్కలు ఎలాగూ తెస్తావుకదా! అందాకా నీ దిద్దులు నా దగ్గర ఉంచు''.

నిర్మోహమాటంగా అంది నీలు. నోట మాట రాలేదు పాపకి.

'' ఇచ్చెయ్...... ఇచ్చెయ్.....''

స్థాణువే అయింది పాప.

''నువ్విస్తావా? నన్నే తీసుకోమంటావా?'' అంటూనే పాపని వాటేసుకుని కుడి తమ్మి దుద్దు నీల తిప్ప బోయింది.

ఏడవలేక నవ్వేస్తూ అంది పాప.

''నీ కంతా తొందరే ఆగు బాబు ఇస్తాను.''

మర్యాద కోసం చేతులు విడిపించుకుని దుద్దులు తీసిచ్చింది, ప్రాణం విలవిలలాడుతున్నా పట్టించుకోకుండా.

''మమ్మీ! పట్టీలొచ్చాయోచ్!''

పాప ఏదో అనబోతుండగానే లోపలికి వెళ్ళిపోయింది నీలు.

..............................................................

''మరి....!'' అన్నది సరోజ, తరువాత ఏమైనట్టు అన్న రీతిలో.

''అనగనగా నుంచి కంచికెళ్ళడం వరకు చెప్పడానికి ఇదేమన్నా కాశీమజిలీ కథా? ఏం చేస్తది? కళ్ల నీళ్ళు తిరుగుతూ ఉంటే ఇంటికి పోయింటుంది పాప.'' అన్నారు సోమలింగం గారు.

''సరోజమ్మ కోరుకున్న కంక్లూజన్ మీరు చెప్పిందాట్లో ఉందంటారా!'' నోరు తెరిచి అన్నారు, డాక్టర్ చలపతి.

''ఉండదూ అని చెప్పడమే నా ఉద్దేశం చలపతి గారూ! ఒక్కటి నిజం డాక్టర్ గారూ! దోపిడీ కథ కంచికి వెళ్ళదు. కూలిన జర్మన్ గోడ శిథిలాల కింద, పతనమైన సోవియెట్లు కింద ఏదో సిద్ధాంతం ఉంటే ఉండాలి గాని, దోపిడీ వ్యవస్థ మాత్రం కాదు. అబ్బ! దోపిడీ సార్వకాలిక సర్వాంతర్యామి. దాని గురించి తలుచుకుంటే ఎవరో మహానుభావుడు దాని తత్వాన్ని సదా గుర్తు చేస్తున్నట్టే ఉంటుంది నాకు, దోపిడీ నిత్యం, దోపిడీ సత్యం అని.....'' అన్నారు ఆవలింతతో చిటికవేస్తూ.

'' ఇదిగో సరోజమ్మా!''

గది బయట పిలుపు, పాపదే!

అందరి కళ్ళు, చెవులూ అటే.

దుద్దుల మాట ఏం చెబుతుందో పాప?

★